## సన్నాహక సభను విజయవంతం చేయండి

**-ఎంఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జీ అనంతయ్య**

**షాద్‌నగర్, జూలై 18, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో ఈనెల 20న జరిగే జిల్లా సన్నాహక సభను విజయవంతం చేయాలని ఎంఎస్పీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ అనంతయ్య మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... వచ్చే నెలలో ఛలో హైదరాబాద్ విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలన్న సంకల్పంతో ఈనెల 20న మహేశ్వరంలో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశంలో పలు సమస్యపై చర్చించడం జరుగుతుందని, జిల్లాలోని ప్రతి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు ఈ సన్నాహక సభకు హాజరై విజవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పెంటనోళ్ల నర్సింహ మాదిగ, శ్రావణ్‌కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నందిగామ మండల మాజీ ఇంఛార్జీ ఆశోక్, కొందుర్గు మండల మాజీ ఇంఛార్జీ ఆనంద్, ఫరూఖ్‌నగర్ మండల నాయకుడు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## నేడు కొందుర్గుకు ఎంపి, ఎమ్మెల్యేల రాక

**షాద్‌నగర్, జూలై 18, (ప్రభాతవార్త) :** వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు బుధవారం కొందుర్గును ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌లు వస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి సింగిల్ విండో ఛైర్మన్ దామోదర్‌రెడ్డిలు తెలిపారు. ఉదయం 10 గంటలకు కొందుర్గుకు చేరుకొని నూతనంగా నిర్మించిన సింగిల్ విండో కార్యాలయాన్ని, గోదాములను, షాపింగ్ కాంప్లెక్స్ రైతు వేదికలను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం రైతు వేదిక ఆవరణలో జరిగే సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తారని వారు చెప్పారు. మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, విండో డైరెక్టరులు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# రేవంత్‌రెడ్డికి మతిభ్రమించింది

**- తీగలనుపట్టుకొని చూస్తే తెలుస్తుంది**

**24 గంటలు కరెంటు ఉన్నదా ..లేదా ?**

**-చంద్రబాబు శిష్యుడే రేవంత్‌రెడ్డి**

**-చెన్‌గోముల్ రైతు వేదికలో ఎంపి రంజిత్‌రెడ్డి,ఎమ్మెల్యే మహేష్‌రెడ్డిల ధ్వజం**



పూడూరు మండలం చెన్‌గోముల్ రైతు వేదికలో మాట్లాడుతున్న ఎంపి రంజిత్‌రెడ్డి,పక్కన ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి,ఎంపిపి మల్లేశం,తదితరులు

**పూడూరు, జూలై 18, ప్రభాతవార్త :** మతి భ్రమించి మాట్లాడుతున్న టిపిసిసి అద్యక్షుడు రేవంత్‌రెడ్డి తీగలనుపట్టుకొని చూస్తే తెలుస్తుంది 24 గంటలు కరెంటు ఉన్నదా ?లేదా ? అని చేవెళ్ల ఎంపి గడ్డం రంజింత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు ఉచిత కరెంటు 3 గంటలు చాలన్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మంగళవారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ రైతు వేదికలో రైతులతో కలిసి సమామేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉచిత కరెంట్ దండగ అన్న నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు శిష్యుడు రేవంత్‌రెడ్డి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి రైతులకు ఉచిత కరెంట్ పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు.గతంలో ఏ ప్రభుత్వం వ్యవసాయ రంగంపై శ్రద్ధ చూపలేదని,తెలంగాణ ఏర్పడ్డ అనతి కాలంలోనే రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత సిఎం కెసిఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ యాట్రిక్ సాధించి మూడోసారి అధికారంలోకి వస్తోందన్న ఉద్దేశంతో ఓర్వలేక మతతత్వ బిజేపి,కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు.పేద ప్రజల ఆరోగ్యం పరిరక్షణకోసం తాను చేవెళ్ల ఆరోగ్య రథం కార్యక్రమాన్ని ప్రారంభించానని,ఇట్టి ఉచిత సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి మాట్లాడుతూ మోటర్లకు మీటర్లు పెట్టాలన్న కేంద్ర ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించిన సిఎం దాని ఖర్చు నిమిత్తం రూ.500 కోట్లు వెచ్చించారన్నారు.షాదీముబారక్,కళ్యాణలక్ష్మీ వంటి పథకాల ద్వారా రూ,లక్షా 116 అందజేయడంవల్ల నిరుపేద కుటుంబాలకు పెళ్లిళ్ల సమయంలో సిఎం కేసీఆర్ బరోసానివ్వడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని,గతంలో ఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టని పథకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు.సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరికి అందేలా చూడాలని ప్రజా ప్రతి నిధులకు సూచించారు.ప్రజల తాగు. సాగునీటికోసం మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ,రైతులకు రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలను అమలు పరుచడం జరిగిందన్నారు. అనంతరం చేవెళ్ల ఆరోగ్యరథం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లేశం,జడ్పీటీసి మేఘమాలగుప్తా,మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ రాజేందర్‌రెడ్డి,పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్ధీన్,మండల సర్పంచుల సంఘం అద్యక్షుడు అనంతరెడ్డి,సర్పంచులు మల్లిక,వినోద్‌గౌడ్,మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు మహిపాల్‌రెడ్డి,కృషిరత్న అవార్డు గ్రహిత సిహెచ్ నర్సింహ్మా, మాజీ వైస్ ఎంపిపి మాణిక్యంగౌడ్,మండల బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు అజీం,ధను,విఠలయ్య,రయీస్‌ఖాన్,రాంచెంద్రారెడ్డి,రాంరెడ్డి, శ్రీనివాస్‌గుప్తా,హరీశ్వర్‌రెడ్డి,అంజిరెడ్డి,అమీర్‌అలీ పలు గ్రామాలప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొనగా,చెన్‌గోముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు సేవలు కొనసాగించాలని,అంగడి చిట్టంపల్లి,లాల్ పహడ్ ఆర్‌అండ్‌బి రోడ్డు పున: నిర్మాణపు పనులను వెంటనే పూర్తి చేయాలని బిజెపి నాయకుడు రాజు ఎంపికి వినతి పత్రాన్ని అందజేశారు.

## బాల్యంపై బరువు...!

**-బరువే బరువు...భారంగా చదువు**

**-అధిక చదువుతో వంగిపోతున్న విద్యార్థులు**



పుస్తకాల మోతతో సంచులను తలపిస్తున్న స్కూల్ బ్యాగులతో విద్యార్థులు

**నందిగామ జూలై18,ప్రభాతవార్త :** ఆడుతూ...పాడుతూ గడపాల్సిన బాల్యం పుస్తకాల బరువుతో భారంగా మారుతుంది. బ్యాగు నిండా పుస్తకాల మోతతో చిన్నారులు అల్లాడిపోతున్నారు.తమ సామార్థ్యానికి మించిన బరువులు మోయలేక పిల్లలు వంగిపోతున్నారు.పుస్తకాల బరువు విద్యార్థి శరీర బరువులో 10శాతానికి మించకూడదని చిల్డ్రన్స్ స్కూల్ బ్యాగు యాక్ట్ చెబుతున్న రెట్టింపు బరువుతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.నర్సరీ,ఎల్‌కేజీ,యుకేజీ విద్యార్థులు అసలు పుస్తకాలే యోయవద్దని చట్టం చెబుతున్న పట్టించుకున్న నాథుడే లేడు.. నందిగామ కొత్తూరు ఉమ్మడి మండలాల్లో ప్రైవేట్ పాఠశాలల యజమానులు తమ సొంత సిలబస్‌తో పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్ సంఖ్య పెంచెస్తున్నారు.దీంతో బ్యాగుల బరువు మోయలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.పుస్తకాలకు తోడు టిఫిన్ బాక్స్,వాటర్ బాటిల్,బూట్లు తదితర వస్తువులు మరింత భారంగా మారుతున్నాయి.పిల్లల బాధ చూడలేక పాఠశాల వరకు బ్యాగులను మోసుకెళ్లి తల్లీదండ్రులు దిగబెట్టి వస్తున్నారు. పుస్తకాల బరువుపై ప్రభుత్వం ఐదేళ్ల క్రితమే మార్గదర్శకాలు జారి చేసినప్పటికి యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని విమర్శలు తలెత్తుతున్నాయి.

## పిల్లలందరికి నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** 20న జిల్లాలోని 1-19 సంవత్సరాలలోపు పిల్లలందరికి నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండోజార్ మాత్రలు వేయించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం మరియు మిషన్ ఇంద్రధనుష్ పై జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,హెల్త్ సెబ్ సెంటర్ల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు,ప్రభుత్వం పాఠశాలలు ,జూనియర్ కాలేజీలలో చదువుకుంటున్న విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలన మాత్రలు ఉచితంగా పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.నులి పురుగుల నివారణ కోసం గ్రామస్థాయిలో పూర్తి ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలని అందుకోసం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ,పంచాయతీ రాజ్ ,మున్సిపల్ శాఖ,ప్రభుత్వ పాఠశాలలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.ఈనెల 20వ తేదిన మాత్రలు పంపినీ చేయడం జరుగుతుందని ఆ రోజు అందని వారికి మరో ధఫా 27న రోజున కూడా మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.1-2 వయస్సు గల పిల్లలకు సగం టాబ్లెట్ తిన్న తర్వాత అందించాలన్నారు.3-19 సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ అందించాలన్నారు.ఇట్టి మాత్రలను పాఠశాలల్లో మాత్రమే అందించడం జరుగుతుందని ఇండ్లకు తీసుకువెళ్లే అవకాశం లేదన్నారు.అన్ని గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలలో మలేరియా డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు.అలాగే మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమంలో భాగంగా 0-5 సంవత్సరంలోపు పిల్లలందరికి రోగ నిరోదక టీకాలు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమం మూడు విడతలుగా నిర్వహించడం జరుగుతుందని మొదటి విడత ఆగస్టులో 7 నుండి 12 వరకు రెండవ విడత సెప్టెంబర్ 11 నుండి 16 వరకు మూడవ విడత అక్టోబర్ 9 నుండి 14 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.శిశు మరణాలను తగ్గించాలనే ముఖ్యఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడమైనది ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాల్వాన్ కుమార్,జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్,జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం,గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజీ,మైనారిటి సంక్షేమ శాఖ అధికారి సుధారాని డిడబ్ల్యూఓ లలిత కుమారి,డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ జీవరాజ్,డాక్టర్ అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి మంత్రి కెటిఆర్‌కు లేదు

**-బిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు**

**-మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్**

**-నాడు ప్రాజెక్టులు నిర్మించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వమని మరవద్దు..**

**-24గంటల ఉచిత విద్యుత్ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇచ్చాం..మళ్లీ అధికారంలోకి రాగానే ఇస్తాం**

**-పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్**



విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్,పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, పలువురు నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 18, ప్రభాతవార్త** కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి మంత్రి కెటిఆర్‌ది కాదని, వ్యవసాయరంగంకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాధాన్యత ఇచ్చారని, బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందని, ఇక బిఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజల నుంచి గుణపాఠం తప్పదని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీకి వడ్లు, ఎడ్లు తెలియవని, హోటల్స్,పబ్బులు, క్లబ్‌లు తెలుసని మంత్రి కెటిఆర్ హేళనగ అనటాన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగ కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు సుమారు 4వేల కిలోమీటర్ల పాటు పాదయాత్ర చేసి రైతుల స్థితిగతులను, ప్రజా సమస్యలను తెలుసుకున్న నాయకుడు రాహుల్‌గాంధీ అని ఆయన గుర్తు చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా ప్రెస్‌క్లబ్‌లో (తూంకుంటలో) ఆయనతో పాటు టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బీమిడి జైపాల్‌రెడ్డిలు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ,ఏపి (రాష్ట్రాల్లో) ప్రాంతాల్లో నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులు నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ హయాంలోనే 250దేశాలకు ఆహారాన్ని ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందని, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణత్యాగాలు చేసిన గాంధీ కుటుంబాలు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి(దివంగత సిఎం) హయాంలోనే 24గంటల ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దని ఆయన స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేయటం, వ్యవసాయంపై కాంగ్రెస్ పార్టీకి అవగాహన లేదని మాట్లాడటం శోచనీయమన్నారు. మంత్రి కెటిఆర్ కే పబ్బులు,క్లబ్‌లు, డ్రగ్స్‌లలో, సినీ పరిశ్రమ వారితో సంబంధాలు కల్చర్ అలవాట్లు ఉంటాయని ఆయన ఆరోపించారు. తెలంగాణ ఇచ్చాక టిఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని సోనియాగాంధీ ఇంటికి వెళ్లి చెప్పిన మాట కెసిఆర్ కుటుంబం మాట మరిచారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ 24గంటలు ఇస్తున్నామని అనటం తప్ప, 12గంటలు కూడ ఎక్కడ సరిగ్గా సరఫరా చేయలేదని ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించి ఆరా తీశారని, ఉచిత విద్యుత్ విషయంలో కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ ప్రభుత్వానికి లేదన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీకి వ్యవసాయం గురించి తెలియదని విడ్డూరంగ మంత్రి కెటిఆర్ మాట్లాడటాన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు, మంత్రి కెటిఆర్‌కు వరం, ఒడ్డు, గొర్రు,నాగలి, విత్తనం అంటూ అమెరికాలో ఉండి వచ్చిన నీకు వ్యవసాయంపై అవగాహన ఎక్కడిదని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి నీది కాదని, ఉద్యమాన్ని అడ్డుపెట్టుకుని అధికారం చేపట్టారని ఆయన విమర్శించారు. రైతు,కార్మికులు,కర్షకుల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పాదయాత్ర చేసి తెలుసుకున్న రాహుల్‌గాంధీకి అవగాహన లేదని హేళన చేయటం శోచనీయమని ఆయన విమర్శించారు. 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా వ్యవసాయానికి చేసి ఉంటే దేనికైనా సిద్దమేనని, మీరు సిద్ధమా అంటూ తోటకూర వజ్రేశ్ యాదవ్ సవాల్ చేశారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విద్యుత్ సరఫరాపై చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ వక్రీకరించి మాట్లా డటం జరిగిందని సిగ్గు చేటని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని ఉచిత విద్యుత్ 24గంటలు ఇస్తుదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బీమిడి జైపాల్‌రెడ్డి, ఎంసిపల్లి మండల వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, ఎంసిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు పి.జైపాల్‌రెడ్డి, ఎన్.యాదగిరి, మరి కొందరు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆ కార్యాలయానికి ఆ ఇద్దరే దిక్కు

**-తహసీల్దార్‌తో సహా పలు పోస్టులు ఖాళీ -అన్ని పనులకు ఆయనే దిక్కు**




మాడ్గుల తహశీల్దార్ కార్యాలయం

**మాడ్గుల,జూలై18.ప్రభాతవార్త:-** మండల ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఎంతో దూరం నుండి ఆత్రుతగా సద్ది సంకన పెట్టుకుని ఈరోజైనా తమ పని అమలు అవుతుందోనని ఎంతో ఆశగా పరుగులు పెడుతూ ఆ కార్యాలయలనికి వస్తే ఆధికారులు చాంబర్‌లో కాళీ కుర్చీలు దర్శనమిస్తుండడంతో దిక్కు తోచని స్థితిలో వెనుదిరగాల్సి పరిస్థితి నెలకొంది.అడపదడప కార్యాలయానికి వచ్చే అధికారులు కోసం ఆ కార్యాలయం చుట్టు చెప్పులు అరిగేలా ప్రదర్శలు చేసిన ఆధికారులు దొరకకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు.మాడ్గుల తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన దేవుజా నాయక్ జూన్ 6న పదోన్నతిపోంది బదిలిపై వెళ్లారు.మండల గిర్ధవర్‌గా విధులు నిర్వహిస్తున్న సురేష్ ప్రభుత్వం హైదరాబాద్ పరిసర ప్రాతంలో డబల్‌బెడ్‌రూం పరిశీలనకు పంపించారు. మరో గిర్ధవర్ నభి ఆరునెలల క్రితమే బదిలిపై వేలిన ఆస్థానం ఖాళీగానే ఉంది.గత సంవత్సరం జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన మహిపాల్‌రెడ్డి గుండేపోటుతో మృతి చెందారు.దీంతో మాడ్గుల తహశీల్దార్ కార్యాలయంలో పలు పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి.నూతన పోస్టులు నియమించకపోవడంతో మండల ప్రజలకు శాపంగా మారింది.ధరిణి ఫోర్టల్ రావడంతో ఎన్నో భూసమస్యలను లేవనేంతి అనునిత్యం కొటుమిట్టాడుతున్న రైతన్న పరిస్థితి దయనియంగా మారింది.రైతన్నల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలిసిన అధికారులు సైతం కార్యాలయంలో లేకపోవడంతో రైతన్న పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.రైతన్నమాత్రం తమ పనులను ఎలాగైనా చక్కదిందుకోవడం కోసం కార్యాలయంకు రావడం మానడం లేదు.వర్షకాలం ప్రారంభం అయినప్పటికి వ్యవసాయపనులు సైతం వదిలేసి కార్యాలయం చూట్టు తిరుగుతున్నారు.ప్రజల సమస్యను తీర్చడానికి ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక చోరవ చూపి ఖాళీగా ఉన్న అధికారుల పోస్టులను వెంటనే కేటాయించాలని మండల ప్రజలు కొరుతున్నారు.

**అన్ని తనై బాధ్యతలు నిర్వహిస్తున్న నాయబ్ తహశీల్దార్**

మాడ్గుల మండలంలో తహశీల్దార్‌తో సహా పలుపోస్టులు ఖాళీగా ఉండడంతో కార్యాలయం బాధ్యతలు పూర్తిగా నాయబ్ తహశీల్దార్ రాజశేఖర్ నిర్వహిస్తున్నారు.జిల్లాలోనే అత్యదిక రిజిస్ట్రేషన్‌లు ఉండే మాడ్గుల మండలంలో రిజిస్ట్రేషన్‌తో పాటు విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులకు అవసరమయే కుల,ఆదాయ ధ్రువీకరణ ప్రతాల జారీచేస్తున్నారు.ధరిణి ఫోర్టల్ లో భూసమస్యలను పరిష్కరం కోసం దరఖాస్తులు చేసుకున్నవాటికోసం ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు నివేదికలు అందజేస్తున్నారు.ప్రభుత్వ పథకాలు కళ్యాణక్ష్మి,షాదీముబారక్ వంటి పథకాల ను మందుకు తీసుకెళ్తూ మండల ప్రజల మన్ననలు పొందుతున్నారు.

## జీవం పోసిన ముసురు వాన

**ఆమనగల్లు, జూలై18, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలంలో మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ముసురువాన పడింది. తెల్లవారుజామున ప్రారంభమైన ముసురు సాయంత్రం వరకు కురిసింది. రోడ్లపై నీరు పారింది. లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు వచ్చి చేరింది. రోజంతా కురిసిన ముసురువానతో జనజీవనానికి కాస్త ఇబ్బంది తలెత్తింది. అంతర్గత రహదారులు బురద, చిత్తడిగా దర్శనం ఇచ్చాయి. కొన్ని ప్రాంతాలలో నీరు వచ్చి చేరి కుంటలుగా మారడంతో జనం రాకపోకలకు ఇబ్బందిగా మారాయి. ప్రధాన రహదారిపై జనం పలుచగా కనిపించారు. చాలా రోజుల తరువాత కురిసిన వర్షంను అన్ని వర్గాల ప్రజలు ఆశ్వాదించారు. కురిసిన ముసురువానతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేశారు.

**మొక్కలకు జీవం పోసిన ముసురువాన...**

రోజంతా కురిసిన ముసురువానతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేశారు. ఆరుతడి పంటల సాగుకు విత్తనాలు విత్తిన రైతన్నలకు సకాలంలో వర్షం పడక నీరాసకు గురైనాడు. పలు చోట్ల మొలకలు మొలవలేదు, మరికొన్ని చోట్ల మొలకలు వచ్చినా సకాలంలో వర్షం లేక వాడిపట్టిపోయాయి. గత కొంతకాలంగా వాన కోసం ఎదురుచూస్తు ఆంధోళనకు గురైతున్నారు. వర్షాకాలం పంట సీజన్‌లో మండలంలో ఈసారి రైతులు పత్తిని ప్రక్కకు పెట్టి అధికంగా జొన్న, మొక్కజొన్న పంటను సాగు చేశారు. జూన్, జూలై మాసంలో ఆశించిన వర్షపాతం నమోదు కాకపోయే సరికి రైతన్నలు దిగాలుపడ్డారు. విత్తిన విత్తనాలపై ఆంధోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో ముసురువాన రాక వారిని ఆనందానికి గురి చేసినట్లు పలువురులు తెలిపారు. ఈ ముసురువానతో జొన్న, మొక్కజొన్నతోపాటు పలు పంటలకు తిరిగి జీవం పోయడమే కాకుండా కత్తెరపురుగు బెడద తొలగుతుందని వ్యవసాయాధికారులు వెళ్ళడించారు.

## గుండె పోటుతో యువనాయకుడు మృతి

**- అల్లుని మరణం తట్టుకోలేక ఆగిన మామ గుండె**

**- మామ, అల్లుళ్ల మృతితో కుటుంబంలో విషాదం**

**తాండూరు, జూలై 18, ప్రభాతవార్త :** యువనాయకుడు, తాండూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోయిన్(35) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకొని చూసేందకు వచ్చిన మామ అల్లుని మరణం తట్టుకోలేక గుండె పోటుతో మరణించాడు. మామ, అల్లుళ్ల మృతితో వారి కుటుంబంలో విషాదం నెలకొంది. తాండూరు పట్టణం బృందావన కాలనీకి చెందిన మోయిన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. పట్టణంలోని గొల్లచెరువు చెందిన మున్నాబాయ్ కూతురుతో వివాహం జరిగింది. మోయిన్ రాజకీయంగా చురుకుగా ఉంటూ మామ మున్నాబాయ్‌కి చెందిన ట్రాన్స్ పోర్టు పనులు కూడా చూసుకుంటు ఉండేవారు. మంగళవారం ఉదయం మోయిన్ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడు. విషయం తెలిసిన మామ అల్లున్ని చూసేందకు వచ్చి మరణాన్ని తుట్టుకోలేక ఆయన గుండె కూడా ఆగిపోయింది. మామ మున్నాబాయ్ కూడ గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు. ఈ సంఘటన ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మరోవైపు విషయం తెలుసుకున్న పార్టీ నాయ కులు, ప్రముఖులు, స్థానికులు పెద్ద ఎత్తున మోయిన్ కుటుంబాన్ని పరామర్శించి సానుబూతి వ్యక్తం చేశారు.

## కెటిఆర్ సభను విజయవంతం చేయాలి

**-నాయకులకు సూచించిన ప్రకాష్ గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ జూలై18,ప్రభాతవార్త :** శంషాబాద్ మండల కేంద్రంలో నిర్మించిన రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడానికి విచ్చేస్తున్న రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామరావు సభను విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,కార్యకర్తలకు నాయకులకు సూచించారు.ఈ నెల 20వ తేదిన ప్రారంభోత్సవ కార్యక్రమం ఉన్నందున ప్రతి నాయకుడు పూర్తి బాధ్యత వహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా శాసనసభ్యులు ముఖ్యనాయకులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉండాలని సూచించారు. ప్రతివార్డు నుండి ప్రతి గ్రామం నుండి ముఖ్య నాయకులు ,కార్యకర్తలు తరలి రావాలని ప్రకాష్ గౌడ్ సూచించారు.మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర నాయకుడు గణేష్ గుప్తా,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ దూడల బండి గోపాల్ యాదవ్,నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్,ఎంపిపి జయమ్మ శ్రీనివాస్,సింగిల్ విండో చైర్మన్లు దవణాకర్ గౌడ్,సతీష్ శ్రావణ్ గౌడ్,కౌన్సిలర్లు కొనమోళ్ల భారతమ్మ, మేకల వెంకటేష్ ముదిరాజ్,అజయ్ పార్టీ నాయకులు కొనమోళ్ల శ్రీనివాస్, పారేపల్లి శ్రీనివాస్ గౌడ్,సునీత దయానంద్,మంచర్ల మోహన్ రావు,పో రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,సత్యానందం,జి.వై ప్రభాకర్ ,చేవెళ్ల ప్రసాద్,హనుమంతు, కుమ్మరి రాజు,కర్ణం జ్ఞానేశ్వర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలే ప్రధాన ధ్యేయం

-సిఐ జె. వెంకటేశ్వర్లు



ఎస్సై బల్‌రాం నాయక్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న సిఐ జె. వెంకటేశ్వర్లు

**ఆమనగల్లు, జూలై18, ప్రభాతవార్త:** చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని ఉపేక్షించబోమని ఆమనగల్లు నూతన సిఐ జె. వెంకటేశ్వర్లు అన్నారు. శాంతి భద్రతలే ప్రధాన ధ్యేయంగా ముందుకుసాగుతామని ఆయన వెల్లడించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం ఆమనగల్లు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఎస్సై బల్‌రాంనాయక్‌తో కలిసి స్థానిక విలేకరులతో సిఐ మాట్లాడారు. రానున్న ఎన్నికల దృష్ట్యా నిఘా వ్యవస్థను పటిష్టం చేసి శాంతిభద్రతలను కాపాడుతామని ఆయన వివరించారు. సర్కిల్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామాలలో పికెటింగ్ నిర్వహణతో శాంతి భద్రతలు పర్యవేక్షిస్తామన్నారు. రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని సమస్యలకు కారణమైతే ఎంతటి వారినైన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లను తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తామని, లైసెన్సు గన్‌లు పరిశీలించి డిపాజిట్ చేస్తామన్నారు. విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్టు దుకాణాలను అరికడుతామన్నారు. గ్రామాలు, కాలనీలు, దుకాణాదారులు వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. పనిచేయని సిసి కెమెరాలను పరిశీలించి వాటిని వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని సిఐ వెంకటేశ్వర్లు సూచించారు.

## 22న ఎమ్మార్పిఎస్ కార్యకర్తల సమావేశం

-షాద్‌నగర్ కమిటీ నిర్మాణాల ఇన్‌చార్జీ రవికుమార్

**నందిగామ జూలై18, ప్రభాతవార్త :** ఎస్టీ రిజర్వేషన్లు వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం ఈ నెల 22న షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించే ఎమ్మార్పిఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పిఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని షాద్‌నగర్ ఎమ్మార్పిఎస్ కమిటీ నిర్మాణాల ఇంచార్జీ, ఇన్ముల్ నర్వ గ్రామానికి చెందిన పెంటనోళ్ల రవి కుమార్ మాదిగ పేర్కొన్నారు. మంగళవారం నందిగామ మండలం చాకలిధని గుట్ట తండాలో ఆయన మాట్లాడారు.. షాద్‌నగర్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎమ్మెస్పీ రాష్ట్ర అధ్యక్షుడు తీగల ప్రదీప్ గౌడ్, హాజరు కానున్నట్లు చెప్పారు. 29 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటం చివరి దశకు చెరుకున్న సందర్భంగా ఆగస్టు 2వ వారంలో జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులను, ఎమ్మార్పిఎస్ కార్యకర్తలను కోరారు.

## జంగారెడ్డిపల్లిలో పర్యటించిన ఆచారి



**తలకొండపల్లి జూలై18, ప్రభాతవార్త :** నరేంద్రమోడీ 9 ఏళ్ల పాలనలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని జాతియ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పేర్కొన్నారు. మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లిలో సంపర్కు అభియాన్‌లో భాగంగా తల్లోజు ఆచారి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ 9 ఏళ్ల సుపరిపాలన గురించి గ్రామస్థులకు వివరించారు. అనంతరం జంగారెడ్డిపల్లి బిజెపి నాయకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు ప్రజలు సహకరించాలి

-మంచాల సిఐ కాశీవిశ్వనాథ్



ఆరుట్ల గ్రామంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న మంచాల సిఐ కాశీవిశ్వనాథ్

**ఇబ్రహీంపట్నం, జులై 18, ప్రభాతవార్త:** నేరాలు అరికట్టడంలో పోలీసులకు ప్రజలు సహకరించాలని మంచాల సిఐ కాశీవిశ్వనాథ్ ప్రజలను కోరారు. మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన మంచాల పోలీసుల అధ్వర్యంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మంచాల సిఐ కాశీవిశ్వనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... గ్రామాల్లో జరుగుతున్న సంఘ వ్యతిరేఖ కార్యక్రమాలపై ప్రజలతో చర్చించారు. అదేవిదంగా సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మత్తు పదార్థాల వినియోగం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఘర్షణలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ సతీష్, ఉపసర్పంచ్ పాండాల జంగయ్య, ఎంపిటిసి చీరాల రమేష్, పంచాయితీ కార్యదర్శి వెంకటేష్, వార్డు సభ్యులు శివ, వెంకటేష్, మల్లేష్, స్వప్నసురేష్, మమతమల్లేష్, ఎఎంసి డైరక్టర్ జానిపాష, నూకం రాజు, అనంగళ్ళ యాదయ్య, సత్తయ్య, శ్రీకాంత్ తదితరులున్నారు.

## నాటిన ప్రతి మొక్కను బతికించాలి

**జిల్లెడు చౌదరిగూడ, జులై 18, (ప్రభాతవార్త):** ప్రస్తుతం నాటుతున్న ప్రతి మొక్కను బతికించాలని ఎంపిడిఓ మహేష్‌బాబు అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చౌదరిగూడ గ్రామంలో రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కువ శాతం మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



చౌదరిగూడలో మొక్కలు నాటుతున్న ఎంపిడిఓ మహేష్‌బాబు

# ఘట్‌కేసర్‌లో ఆర్‌ఓబీ పూర్తికాక ప్రజలు ఇబ్బందులు

### -ఈఈని కలిసిన అఖిలపక్షం



ఆర్‌అండ్‌బి ఈఈ శ్రీనివాసమూర్తితో చర్చిస్తున్న అఖిలపక్ష నాయకులు

**ఘట్‌కేసర్, జూలై 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో అసంపూర్తిగా ఉన్న రైల్వేవంతెన కారణంగా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని అఖిలపక్షం మంగళవారం రోడ్లు, భవనాలశాఖ అధికారులకు తెలియజేసింది. ఘట్‌కేసర్ ఆర్‌ఓబీపై పోరాటం చేస్తున్న అఖిలపక్ష నాయకులు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ఆర్‌అండ్‌బి ఈఈ శ్రీనివాసమూర్తిని కలిశారు. ఈసందర ్భంగా వంతెన నిర్మాణానికి సంబం ధించి నిధులు, టెండర్ ప్రక్రియ, నిర్మాణ పనుల ప్రగతి, పెండింగ్ పనులపై వారు ఈఈని అడిగి తెలుసుకున్నారు. రైల్వేగేటుతో గాంధీన గర్, బాలాజీనగర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ, కొండాపూర్, బోగారం, కీసరకు వెళ్లే వాహనదారులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపా రు. అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు వెళ్లే రోగులు గేటు వద్ద ట్రాఫిక్‌లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని, తరచూ రైళ్ల రాకపోకలతో గేటు మూసి వేస్తుండటంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం కల్గుతుందని వివరించారు. రాష్ట్రంలో రైల్వేలెవెల్ క్రాసింగ్‌ల వద్ద చేపట్టిన ఆర్‌ఓబీలు పూర్తి అయా ్యయని ఘట్‌కేసర్‌లో మాత్రం దశాబ్దకాలంకు పైగా పెండింగ్‌లో ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకొని అధికారులు త్వరగా వంతెన పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని వారు ఈఈకి విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పం చ్ అబ్బసాని యాదగిరియాదవ్, మున్సి పల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హను మాన్, సీపీఎం నాయకులు చింతల యాదయ్య, సీపీఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్, టీజేఎస్ రాష్ట్ర నాయకులు మారం లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయ కులు ఉల్లి అంజనేయులు ఈఈని కలిసి వచ్చారు.

# రాహుల్ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు కెటిఆర్

- తనదైన శైలిలో విమర్శించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్
- చావు డప్పు మేళాలతో షాద్‌నగర్‌లో కెటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



డప్పు వాయిద్యాలతో కేటీఆర్ దిష్టిబొమ్మ ఊరేగింపులో పాల్గొన్న వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ నాయకులు.

**షాద్‌నగర్, జూలై 18, (ప్రభాతవార్త) :** అంది వచ్చిన పదవులను తుణప్రాయంగా వదులుకున్న కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఎక్కడ... తండ్రి పేరుతో పదవులను అనుభవిస్తున్న నీవు ఎక్కడ కేటీఆర్ అంటూ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తనదైన శైలిలో తెలంగాణరాష్ట్ర మంత్రి కేటీఆర్ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాడు. రాహుల్ గాంధీ గురించి విమర్శించే అర్హత కేటీఆర్‌కు లేదని ఆయన అన్నారు. జాతీయ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యాలను ఖండిస్తూ టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు షాద్‌నగర్ పట్టణ చౌరస్తా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి కేటీఆర్, బీఆర్ఎస్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరు కలిసి చావు డప్పుమేళాలతో కేటీఆర్ దిష్టిబొమ్మను ఊరేగించి చౌరస్తాలో దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... క్లబ్బుల్లో తిరుగుతూ ఫామ్ హౌజ్‌ల్లో ఉండే కేటీఆర్‌కు రాహుల్ గాంధీ గురించి ఏం తెలుసని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వల్ల ఏర్పాడిన తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన రాజ్యమేలుతుందని, సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ కుటుంబం గురించి మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్ కుటుంబానికి లేదని ఆయన ఘాటైన విమర్శలు చేశారు. కేటీఆర్ రాహుల్ గాంధీ గురించి చేసిన వ్యాఖ్యాలను బేషరత్తుగా వెనక్కి తీసుకొని రాహుల్ గాంధీకి వెంటనే క్షేమాపన చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 24 గంటల కరెంటు పేరుతో రైతన్నలను నిలువునా ముంచుతు మోసం చేస్తున్నారని, రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనలేని ప్రభుత్వం రైతు బంధు పేరుతో వ్యవసాయ పనిముట్లను దూరం చేస్తూ రైతులను దగా చేస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి చెల్లుతుందని ఆయన విమర్శించారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యాలు ఆయన అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతన్నలకు 24 గంటల కరెంటు వద్దన్న కాంగ్రెస్‌ను నమ్మొద్దు..

- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.
- కొండన్నగూడ రైతువేదికలో కాంగ్రెస్ వ్యతిరేక తీర్మానం ప్రవేశపెట్టిన బీఆర్ఎస్...



రైతు వేదిక వద్ద రైతులు, పార్టీ నాయకులతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

**షాద్‌నగర్, జూలై 18, (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్ల కోసం ఏమైనా మాట్లాడుతారని, రైతన్నలకు 24 గంటల కరెంటు వద్దని వారి నిజస్వరూపం బయటపెట్టారని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రైతన్నలకు వ్యతిరేకంగా వ్యాఖ్యాలు చేసిన తీరును ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం ఫరూక్‌నగర్ మండల పరిధిలోని కొండన్నగూడ రైతు వేదికలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ వ్యతిరేక తీర్మానం ప్రవేశపెట్టి ప్రజలకు, రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... ఆనాడు తెలంగాణ రాష్ట్రం వద్దని ఈ ప్రాంతనాయకులకు పాలించుకోవడం రాదని ఎద్దేవా చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు తెలంగాణ రాష్ట్రం బాగుపడి ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుంటే చూస్తు ఓర్వలేకపోతుందని ఆయన ఎద్దేవా చేశారు. దేశానికే అన్నం పెట్టే స్థానికి తెలంగాణ రైతన్నలు ఎదుగుతుంటే వారి అభివృద్ధిని చూసి ఓర్వాలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులకు 24 గంటల కరెంటు వద్దని కేవలం 3 గంటలు చాలని అనటం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ అని వారి వైఖరిని స్పష్టంగా బయపెట్టారని, రైతన్నలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అనుభవిస్తూ మళ్లీ ప్రభుత్వంపైనే దుమ్మెత్తిపోయడం కాంగ్రెస్ పార్టీ నైజం అని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం చేపట్టిన తరువాత తెలంగాణలో ఎంత అభివృద్ధి జరిగిందో పల్లెలను చూస్తేనే తెలుస్తుందని, ఇవేవి కాంగ్రెస్ పార్టీ నాయకుల కళ్లకు కనిపించవని ఆయన ఎద్దేవా చేశారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాల ద్వార పల్లెల రూపురేఖలే మారిపోయాయని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా రైతులే తీర్మాణాలు చేస్తున్నారని, ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనువింపు కలగాలని ఆయన అన్నారు. ప్రజలు, రైతుల ఆశీర్వాదం ఉంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎవరు ఏమీ చేయలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, గ్రామ సర్పంచి శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేవునిఎర్రవల్లిని చేవెళ్ల మున్సిపల్‌లో కలుపొద్దు

-దేవునిఎర్రవల్లి మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి



చేవెళ్ళ మున్సిపల్‌లో తమ గ్రామాన్ని కలుపొద్దని ఆందోళన చేస్తున్న దేవునిఎర్రవల్లి గ్రామస్తులు

**చేవెళ్ల, జూలై 18, ప్రభాతవార్త:** దేవునిఎర్రవల్లి గ్రామ పంచాయతీని నూతనంగా ఏర్పాటుకానున్న చేవెళ్ల మున్సిపల్‌లో కలుపొద్దని దేవునిఎర్రవల్లి మాజీ సర్పంచ్ చింపుల సత్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. మాకు మున్సిపల్ వద్దు.. గ్రామ పంచాయతీ ముద్దు అంటూ మంగళవారం దేవునిఎర్రవల్లి గ్రామంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవునిఎర్రవల్లి మాజీ సర్పంచ్ చింపుల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ నూతనంగా చేవెళ్ల మండల కేంద్రంతో పాటు ఏర్పాటుకానున్న మున్సిపల్‌లో తమ గ్రామాన్ని మాత్రం కలిపతే మాత్రం ఊరుకోమన్నారు. ప్రజల అభిప్రాయం తీసుకుని నిర్ణయం తీసుకోవాలని, అధికారంలో ఉన్న వారు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ప్రజల అభిప్రాయం తీసుకున్న తరువాతనే మున్సిపల్‌లో కలుపాలన్నారు. మేజార్టీ ప్రజల అభిప్రాయం తీసుకుని తమ గ్రామంపై నిర్ణయం తీసుకోవాలి లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చంద్రయ్య, మాజీ సర్పంచ్ అంజయ్య, చేవెళ్ల బిజెవైఎం మండల శాఖ అద్యక్షుడు పత్తి సత్యనారాయణ, శ్రీనివాస్‌రాజు, రవీందర్, శివయ్య, విఠల్‌రెడ్డి, కరికే శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అద్యక్షుడు అరుణ్‌కుమార్, రమేష్, మల్లేష్, గోపాల్, శ్రీశైలం తదితరులు పాల్గోన్నారు.

## ఉన్నత చదువులకు ఉప్పల చేయుత



చెక్కు అందజేస్తున్న డాక్టర్ అఖిల్

**మాడ్గుల, జూలై18, ప్రభాతవార్త:-** మాడ్గుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన శీలం సరిత ఉన్నత చదువులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, తలకొండపల్లి జడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేష్ మంగళవారం 15వేల ఆర్థిక సాయం అందజేశా రు. ఈ సంధ్బంగా సరిత తండ్రి శీలం ముత్యాలు తన ఇబ్బందులను వద్దేమో ని శేకర్ తెలుసుకొని ఉన్నత చదువులకు ఆర్థికసాయం అందజేస్తామని హామీ ఇచ్చి మంగళవారం తన కుమారుడు డాక్టర్ అఖిల్ ద్వార పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో శేకర్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు గుర్తింపు రావాలంటే బహుజన రాజ్యం రావాలి : శ్రీనివాస్



. కార్మికులకు మద్దతు తెలుపుతున్న బీఎస్పీ పార్టీ నాయకులు.

**షాద్‌నగర్, జూలై 18, (ప్రభాతవార్త) :** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పారిశుద్యం పనులు చేస్తున్న కార్మికులకు సరియైన గుర్తింపు లేకుండాపోయిందని, కార్మికులకు, ఉద్యోగులకు గుర్తింపు రావాలంటే బహుజన రాజ్యం రావాల్సిన అవసరం ఉందని బీఎస్పీ నాయకుడు దొడ్డి శ్రీనివాస్ అన్నారు. గత వారం రోజులుగా షాద్‌నగర్ పట్టణం ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో రిలే నిరాహార దీక్షలకు చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల దీక్షలకు మంగళవారం బహుజన సమాజ్ పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న మీకు న్యాయం జరిగే వరకు బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటుందని, తమ డిమాండ్లపై పోరాటం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలు తొలగి వారి డిమాండ్లు నేరవేరాలి అంటే బీఆర్ఎస్ పార్టీని గద్దె దింపాల్సిన అవసరం ఉందని, ఆర్ఎస్ ప్రవీణ్ అధికారంలోకి వస్తే కార్మికుల కష్టాలు తీరుతాయని ఆయన అన్నారు. నిత్యం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజలను కంటికి రెప్పలా కాపాడే కార్మికుల కష్టాలు ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధకరమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని, పీఎఫ్, ఆరోగ్య భద్రత కార్డులు జారీ చేసి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గ కోశాధికారి గోపని భీమయన, ఫరూఖ్‌నగర్, కేశంపేట మండలాల అధ్యక్షులు తుప్పరి కుమార్, దోమ హరికుమార్, ఫరూఖ్‌నగర్ మండల సెక్రెటరీ ఆంజనేయులు, నాయకులు శ్రీనివాస్, కమ్మదనం గ్రామ కమిటీ అధ్యక్షుడు జయప్రకాష్, పెద్దింటి కుమార్, వంశీ, నవీన్, రమేష్ పాల్గొన్నారు.

## ఎంపిటిసి భర్తను పరామర్శించిని టిపిసిసి కార్యదర్శి

**మాడ్గుల, జూలై18, ప్రభాతవార్త:-** మాడ్గుల మండలంలోని అవురుపల్లి ఎంపిటిసి సభ్యురాలు కృష్ణమ్మ భర్త గాలయ్యలను టిపిసిసి కార్యదర్శి సూదిని రాంరెడ్డి మంగళవారం పరామర్శించారు. గాలయ్య గత వారం రోజులు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఓప్రైవేట్ హాస్పిటల్‌లో చిక్సిత పోందుతున్నారు విషయం తెలుసుకున్న సూదిని రాంరెడ్డి గాలయ్యను పరామర్శించి డాక్టర్లకు మెరుగైన వైద్యం అందించాలని కొరారు. ఆయన వెంట పిఎసిఎస్ మాజీ చైర్మెన్ బొజ్జ మోహన్‌రెడ్డి, మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్ ఉన్నారు.

## ఇబ్రహీంపట్నం ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో ఉద్యోగాలు

**ఇబ్రహీంపట్నం, జులై 18, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఆరు అతిథి అధ్యాపకుల భర్తీకి కళాశాలల విద్యాశాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ మేరకు కళాశాల ప్రెన్సిపాల్ డాక్టర్ నాగోజి మంగళవారం అతిథి అధ్యాపకుల భర్తీకి ఓ ప్రకటన విడుదల చేసారు. సబ్జెక్టుల వారిగా వివరాలు ఇలా ఉన్నాయి.. తెలుగు 01, హిస్టరీ 01, కంప్యూటర్ సైన్స్ 02, క్రాప్ ప్రోడక్షన్ 01, డైరి సైన్స్ 01లల్లో మెత్తం కలిపి ఆరు పోస్టులకు అతిథిగా అధ్యాపకుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 22వ తేది సాయంత్రం 5:00 గంటలలోపు ఇబ్రహీంపట్నం డిగ్రీ కళాశాల కార్యాలయంలో అభ్యర్థులు తమ దరఖాస్తులను అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం: 9440571781కు సంప్రదించవలసిందిగా కోరారు.

## పెన్షన్ భిక్ష కాదు రాజ్యాంగం ప్రసాదించిన హక్కు

-జిల్లా అధ్యక్షుడు తాహెర్ అలీ



పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

**శంకర్‌పల్లి, జూలై 18 ప్రభాతవార్త:** ఉద్యోగి పదవీ విరమణ చేసిన తర్వాతీ తీసుకునే పెన్షన్ అనేది భిక్ష కాదని, రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు తాహెర్ అలి అన్నారు. శంకర్‌పల్లి ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం జరిగిన నేషనల్ డివార్మింగ్ డే శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. రంగారెడ్డి జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యయులు తమ చిరకాల కోరికైనటువంటి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్దరించడానికి జూలై 30న షాద్‌నగర్ నుంచి రాజేంద్రనగర్ వరకు కొనసాగే రథయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. శిక్షణలో వైద్యసిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మర్పల్లి అశోక్, గజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు నరహరి, జయసింహారెడ్డి, టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు ఉదయశ్రీ, కృష్ణ, పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై నైపుణ్యత పొందాలి



ఏయూలో డాటాయూఎం క్లబ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న గీతాంజలి శ్రీవాత్సవ, డీన్లు విజయ్‌కుమార్, విష్ణుమూర్తి

**ఘట్‌కేసర్, జూలై 18, ప్రభాతవార్త:** మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్య తను పెంపొందించుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సర్వీస్‌నౌ సీనియర్ ప్రొడక్ట్ సర్వీస్ అనలిస్ట్ గీతాంజలి శ్రీవాత్సవ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం డాటాయూఎంక్లబ్‌కు ప్రారంభోత్సవం చేశారు. ఏయూ డాటాసైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాటా యూఎంక్లబ్‌ను ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా గీతాంజలి మాట్లాడుతూ ప్రస్తుతం డాటా సైన్స్ విభాగంలో ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయ న్నారు. ఇలాంటి క్లబ్‌లతో విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యతంతో పాటు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు మెరుగుపరచుకోవడానికి దోహదపడుతాయని ఆమె వివరించారు. ఈసందర్భంగా ఆమెను నిర్వాహకులు శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో డీన్లు వి. విజయ్‌కుమార్, జి.విష్ణుమూర్తి, విభాగాధిపతి ఎం.శ్రీదేవి పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని ప్రజలను మోసం చేసిన సిఎం

-బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి ఆరోపన



గుండ్లపోచంపల్లిలో కరపత్రం విడుదల చేసిన బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి తదితరులు

**మేడ్చల్, జులై 18, ప్రభాతవార్త :** డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో సీఎం కేసీఆర్ ప్రజలను దగా చేశాడని బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి ఆరోపించాడు. మంగళవారం గుండ్లపోచంపల్లిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒక్క పెంకుటిల్లు కూడ లేకుండా చేస్తానని, ఇంటికి అల్లుడు వస్తే పడుకోవడానికి గూడు లేకుంటే అట్లా అని చెప్పి, ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తామని హామితో గద్దెనెక్కిన సీఎం కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని మోసం చేశాడని అన్నాడు. రానున్న ఎన్నికల్లో కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రగతి భవన్ నుంచి తరిమేసి ఫాం హౌజ్‌కు పంపడం ఖాయమని తెలిపాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సరస్వతి, నాయకులు రవీందర్‌గౌడ్, శ్రీధర్ ముదిరాజ్, మహేష్, విక్రమ్ ముదిరాజ్, నవీన్ కుమార్ ముదిరాజ్, వెంకట్ ముదిరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతానికి గొర్రె బలి

**మొయినాబాద్, జూలై 18 ప్రభాతవార్త:** వర్షాకాలం విద్యుత్ ప్రమాదాలకు మనుష్యులే కాకుండా మూగజీవాలు కూడా బలైపోతున్నాయి. విద్యుత్ తీగలు తెగిపడో, ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలో, పొలంలో నీటి పంపు వద్ద మోటార్ వల్లో తరచు ప్రమాదాలు జరుగుతుంటాయి. వర్షాకాలం కావడంతో విద్యుత్ స్థంభాలను తాకడం వల్ల కూడా చాలా సందర్భాల్లో విద్యుత్ షాక్ తగిలి చనిపోయిన వారు ఎందరో ఉన్నారు. వీటిలో మూగజీవాలు కూడా అలాగే మృత్యువాత పడుతుంటాయి. తెగిపడిన విద్యుత్ వైర్ల వల్ల నడిచి వెళ్లే గేదెలు చనిపోతుంటాయి. ఇలాంటి సంఘటనే ఇప్పుడు మొయినాబాద్ మండలంలోని అమ్డాపూర్ గ్రామ పంచాయతీలో జరిగింది. కంచె ఏర్పాటు చేయని ఓ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకడం వల్ల ఆ గ్రామానికి చెందిన జంగిటి వెంకటేష్ అనే వ్యక్తికి చెందిన గొర్రె ఒకటి విద్యుత్ షాక్ తగిలి చనిపోయింది. ట్రాన్స్‌ఫార్మర్‌కు చుట్టు కంచె వేయాలని లైన్‌మెన్ నగేష్‌ను ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని, ఆ నిర్లక్ష్యం కారణంగానే తన గొర్రె చనిపోయిందని వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కూడా కోరుతున్నారు.



అమ్డాపూర్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంటు షాక్‌కు గురై చనిపోయిన గొర్రె

## వర్షానికి కూలిన ఇల్లు



ధారూర్ స్టేషన్‌లో వర్షానికి కూలిన ఇల్లు

**ధారూర్ జూలై18,ప్రభాతవార్త :**
రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు ధారూర్ మండల పరిధిలోని స్టేషన్ ధారూర్ గ్రామంలో వర్త్యకమల భాయ్ బండల ఇల్లు మంగళవారం కుప్పకూలిపోయింది.దీంతో ఇంట్లోని నిత్యావసర సరుకులు,దస్తులు తడిశాయి.ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేనందున పెనుప్రమాదం తప్పింది.ప్రభుత్వం స్పందించి వర్త్యకమల భాయ్‌ని ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ రేణుక శీను, గ్రామస్థులు,కోరుతున్నారు.

## 24న నీతి కథల పోటీలు



**తాండూరు టౌన్ జూలై18,ప్రభాతవార్త :**
తిరుమల తిరుపతి దేవస్థానం,హింధూ ధర్మ ప్రచార పరిషత్ నిర్వహిస్తున్న కథ చెబుతారా ఊకొడుతాం కార్యక్రమంలో విద్యార్థులకు నీతి కథల పోటీలను నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా మంగళవారం తాండూరు పట్టణంలోని నేతాజీ గురుకుల్ హైస్కూల్‌లో హింధూ ధర్మ ప్రచార పరిషత్ కోఆర్డినేటర్ గూడూరు హరినాథ్,డైరెక్టర్,ప్రిన్సిపల్‌తో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నేతాజీ గురుకుల్ హైస్కూల్‌లో జూలై24వ తేది ఉదయం 11 గంటల నుంచి ఈ నీతి కథల పోటీలు నిర్వహిస్తామని ఐదు నుండి పది సంవత్సరాలలోపు విద్యార్థులు జూనియర్స్,10 నుండి 15 సంవత్సరాలలోపు విద్యార్థులు సీనియర్స్‌గా రెండు విభాగాలుగా పోటీలు జరుగుతయని ప్రతి ఒక్కరూ ఏదైనా రామాయణ భారత భాగవత చారిత్రకమైన కథలు రెండు నుంచి ఐదు నిమిషల లోపు కథ చెప్పవలసి ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**-మండల వ్యవసాయ అధికారి గీతిక**

**కోట్‌పల్లి, జూలై 18, ప్రభాతవార్త;** మండల కేంద్రంలో కొత్తగా పట్టదారు పాసుబుక్స్ పోందిన రైతులు తేది,18,జూన్,2023, వరకు పట్టాపాసు బుక్కులు పోందిన రైతులు ఆగస్టు 5వ తేది వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి గీతిక తెలిపారు. రైతుభీమా కోసం వయస్సు 18,సంవత్సరాలు నుండి 59, వయస్సు వరకు మాత్రమే దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు చేసుకోనుటకు దరఖాస్తు ఫారం, పట్టాదారు పాసుబుక్ జిరాక్స్,ఆధార్‌కార్డు జిరాక్స్,నామినీ ఆధార్‌కార్డు జిరాక్స్‌లు,స్వయంగా రైతులు వచ్చి దరఖాస్తులు చేసుకోవాల న్నారు. మండలంలో ఏవరైన ఉంటే నేరుగా మండల విస్తీరణ అధికారి (ఏఈఓ)కు దరఖాస్తులు అందజేయాలని అమె పేర్కోన్నారు.

## మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేయండి



వినతి పత్రాన్ని సమర్పిస్తున్న దృశ్యం

**కడ్తాల్,జులై 18 ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమంతో గ్రామాలకు పల్లెలకు శుద్ధమైన తాగునీరు అందుతుందని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మిషన్ భగీరథ కార్యాలయంలో ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్‌రెడ్డిని కలిసి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను వివరించారు. శరవేగంగా పెరుగుతున్న కడ్తాల్ గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన ఒక లక్ష లీటర్ల నీటి ట్యాంకును అనుసరించి నూతన పైప్‌లైన్ పనులు చేపట్టాలని అదేవిధంగా 2,3 వార్డులకు సంబంధించి నూతన లక్ష లీటర్ల ట్యాంకు నిర్మాణం చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సిఫారసు చేసిన పత్రాన్ని, గ్రామ పంచాయతీ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో మిషన్ భగీరథ మంచి నీటి సమస్య తలెత్తకుండా ఉండే విధంగా అధికారులకు ఆదేశాలు ఇస్తామని మిగిలిన పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని కృపాకర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని సర్పంచ్ తెలిపారు.

## రైతు వేదిక ముందు కాంగ్రెస్ నిరసన



**చౌడపూర్ జూలై18,ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని రైతు వేదిక ముందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.రైతల రుణమాఫీ ఏమైందని ,రైతుల కష్టాలు ప్రభుత్వం పట్టించుకోవట్లేదని రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,పరిగి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో చౌడాపూర్ మండల కేంద్రం రైతు వేదిక దగ్గర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.రైతులకు రుణమాఫీ ఎప్పుడు చేస్తారని,ఉచిత విద్యుత్,ఉచిత ఎరువులు పేరెకే అంటూ ,గతంలో 24 గంటల కరెంట్ కాంగ్రెస్ హయాంలోనే ఉందని,రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసింది.గత కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని మండల అధ్యక్షుడు అశోక్ అన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని,రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రాములు,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్,గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు యాదయ్య,నిల్వ నాయక్,సీనియర్ నాయకులు చిన్నయ్య,యాదయ్య, సుమంత్,నర్సింలు,శివ దర్శన్,అంజయ్య,కుమ్మరి నర్సింలు,చందు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసులకు రివార్డ్సు అందజేత

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ఇటీవల జిల్లాలో ధారూర్ పోలీస్ స్టేషన్ మరియు కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కల్గిన నింధితులను పట్టుకొని సంబంధితులపైన కేసు నమోదు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ గౌడ్,కానిస్టేబుల్ రమేష్,రామ్ చందర్,బాలు భాస్కర్,సురేష్,రమేష్‌లను జిల్లా ఎస్పీ రివార్డ్సు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ వెంకటేశం,టాస్క్‌ఫోర్స్ సిబ్బంది,పాల్గొన్నారు.

## దరఖాస్తులను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ఎలక్షన్ లాగిన్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకొని ధ్రువీకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు.మంగళవారం ఎన్నికల సంబంధిత అధికారులతో రాబోవు శాసనసభ సాధారణ ఎన్నికల సందర్భంగా ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదలకు ముందు ఎన్నికల లాగిన్‌లో పెండింగ్‌గా ఉన్న ప్రతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకొని స్మృటిని పనులు పూర్తి చేయాలన్నారు.ఓటరు జాబితా నుండి చనిపోయిన ,డబల్ ఓట్లుగా నమోదై తొలగించబడిన వాటిని మరోకసారి ధృవీకరించుకొని ఓటర్ జాబితాను పకడ్బందీగా సిద్ధం చేయాలన్నారు.ఎలక్షన్ లాగిన్‌లో ఇప్పటివరకు పెండింగ్‌గా ఉన్న 8వేల 5వందల దరఖాస్తులను పరిశీలన పనులు చేపట్టి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో గత సంవత్సరం నుండి పొరపాటుగా తొలగించబడిన ఓటర్లను మరోకసారి ఇంటింటి సర్వే వెరిఫికేషన్ నిర్వహించి పాదర్శకంగా ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ పనులు పూర్తి చేసి నివేదికను వెంటనే అందించాలని అన్నారు.మంగళవారం నుండి జిల్లా స్థాయి,నియోజకవర్గస్థాయి శిక్షకులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని అలాగే మండల స్థాయిలో కూడా శిక్షణ తరగతులు నిర్వహించి ఈ నెల 22 వరకు పూర్తి చేయాలని సూచించారు.శిక్షకులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించాలన్నారు.

ధరణీ వెబ్ సైట్‌లో వందకు వందశాతం ఆప్షన్లు వచ్చాయని ఇకనుండి ధర్నా సమస్యలన్ని పరిష్క రించేందుకు ప్రతి మండలం నుండి రోజుకు కనీసం 30 దరఖాస్తులను కలెక్టర్ కార్యాలయానికి పంపించాలని తహసీల్దార్‌లకు సూచించారు.వారం రోజులలో ప్రాధాన్యత క్రమంగా ధరణి సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు పంపించాలని అలాగే అసైన్ భూములు,ఇనాం భూముల పరిష్కారానికి జాగ్రత్తగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు, ఈఆవోలు,ఏఈఆర్‌ఓలు, ఎలక్షన్ డిప్యూటి తహసీల్దార్లు,సెక్షన్ సూపరింటెంట్‌లు,తదితరులు పాల్గొన్నారు.

## గట్టుఇప్పలపల్లి మండలం ఏర్పాటుకై రిలే నిరాహార దీక్షలు

**-వార్డు సభ్యుల రాజినామ..అధికారులకు అందజేత**
**-దీక్ష ఉధృతం చేస్తారుంటున్న గ్రామ అఖిల పక్షం నాయకులు**



రాజీనామా పత్రాలను అందజేస్తున్న వార్డు సభ్యులు

**తలకొండపల్లి జూలై18,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని నూతన మండలం ఏర్పాటు చేయాలని గ్రామస్థులందరూ గత 16 రోజులుగా రిలే నిరహర దీక్షలు కొనసాగిస్తున్నారు.గ్రామంలోని అన్ని పార్టీల నాయకులతో అఖిల పక్షం ఏర్పాటు చేసుకొని దీక్షలు కొనసాగిస్తున్నారు.ఆదివారం గ్రామపంచాయతీ సభ్యులు అందరూ ఉప సర్పంచ్ బాలస్వామి సభ్యులు దేరంగుల కృష్ణవేణి,దేశమోని రాములు, బోయె వెంకటమ్మ సుజాత రెడ్డి,కళ్యాణకార్,రమేష్ ,నరేందర్ గౌడ్,జోలం రమేష్,ఆలూరి ఈశ్వరమ్మ,పెంటమ్మల విజయలక్ష్మి,ఏదుల మహేష్,ఏదుల యాదమ్మల గ్రామపంచాయతీ వార్డు సభ్యుత్వం పదవికి గ్రామస్థుల సమక్షంలో రాజినామాలు చేశారు.ఆదివారం,సోమవారం సెలవు కావటంతో మంగళవారం తలకొండపల్లి మండల కేంద్రానికి వెళ్లి ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,ఎంపిడివో శ్రీకాంత్‌కు వినతులు అందజేసి రాజినామాలు ఆమోదించాలని కోరారు.గత 16 రోజులుగా చేస్తున్న దీక్షలు రోజుకు ఒక్కరు చొప్పున రిలే దీక్షలో కుర్చుంటున్నారు.

ఇప్పటికే గ్రామంలో అందరూ ప్రజాప్రతినిధులతో పాటు,హమిలీ సంఘం,గౌడ సంఘం,పద్మశాలి ,ఆటో యూనియన్,గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు అన్ని వర్గాల ప్రజలు దీక్షలు చేపట్టారు.మంగళవారం నాడు గ్రామానికి చెందిన ముత్యాలు,దాసు,రాంచంద్రయ్య,వెంకటయ్య,ఆదాం నర్సింహా,ఇసాక్‌లు,దీక్షలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,జెఎసి నాయకులు దామోదర్ ,రేణురెడ్డి,బాలస్వామి,అశోక్,పవణ్ వాలీకి ,కొండల్,చెన్నయ్య,ఏదుల ముకేష్,తదితరులు ఉన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**తాండూరు టౌన్ జూలై18,ప్రభాతవార్త :**
తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సమస్యలపై నిరవధిక సమ్మె 13 రోజులు కావస్తుంది అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 17 డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసం వద్దకు గ్రామపంచాయతీ కార్మికులు ప్లే కార్డ్స్‌తో బ్యానర్లతో ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.గ్రామపంచాయతీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుగప్ప,కేవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ...గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు.లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాండూరు మండల గ్రామపంచాయతీ కార్మికుల అధ్యక్షులు శాంతమ్మ,వెంకటమ్మ,నర్సింలు జగన్ జిలాని దస్తప్ప,కిష్టప్ప, బషీరాబాద్ మండల అధ్యక్షుడు శామప్ప,లక్ష్మి చందు మొగులప్ప,యాలాల్ మండలం నాయకులు అరిఫ్ ,షబ్బీర్ ,రాములు,పెద్దెముల్ మండల నాయకులు అంబరప్ప, శ్రీనివాస్,బాలమణి,పద్మమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ పంట సాగుతో అధిక లాభాలు

**-జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చక్రపాణి**

**వికారాబాద్,జులై 18, ప్రభాతవార్త:**
పామ్ ఆయిల్ పంట సాగుతో అధిక లాభాలు సాధించవచ్చని జిల్లా ఉద్యానవన శాఖ అధిరాని చక్రపాణి తెలిపారు. మంగళవారం పామ్ ఆయిల్ పంట సాగు విస్తీర్ణంపై ప్రకటన విడుదల చేశారు. దేశ ప్రజల అవసరాలకు తగ్గట్లుగా వంట నూనెల పంట సాగు చేయడం లేదని తెలిపారు. దేశ జనాబా సుమారు 134 కోట్లు ఉండగా, సాలీన వంట నూనెల సాగు 29.8 మీ, టన్నులు, పారిశ్రామిక అవసరాలు 4.12 మి. టన్నులు ఉందని తెలిపారు. ప్రతి యేటా వంట నూనెల దిగుమతికి సంబంధించి భారత ప్రభుత్వం 70 వేల కోట్లు ఇతర దేశాలకు చెల్లిస్తుందని పేర్కొన్నారు. మన దేశ జనాబా అవసరాలకు 75 లక్షల ఎకరాల్లో వంట నూనెల పంట సాగు విస్తీర్ణం జరగాల్సి ఉండగా, కేవల 9.25 లక్షల ఎకరాల్లో మాత్రమే పంట సాగు జరుగుతుందని తెలిపారు. వంట నూనె పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు ప్రభుత్వం పామ్ ఆయిల్ పంట సాగుకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ పంటను ఒక సారి రైతు వేసుకుంటే 4వ సంవత్సరం నుంచి 25 సంవత్సరాల వరకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. చీడ పీడల బాధ సైతం తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి నెల రైతుకు స్థిరమైన ఆదాయం సమకూరుతుందని పేర్కొన్నారు. ఈ పంటకు ప్రతి నెల ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి నేరుగా రైతుల నుంచి పంటను స్వీకరించనున్నట్లు తెలిపారు.భవిష్యత్తు అవసరాల దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వమే ఈ పంటపై భారీగా సబ్సిడీని వెచ్చించి రైతుల ు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఒక మొక్క పూర్తి ధర 193 రూపాయలు అయితే ఇందులో 173 రూపాయలు సబ్సిడీ ఇచ్చి కేవలం రూ 20 రూపాయలకే ఒక మొక్క ు రైతులకు సరఫరా చేయన్నుట్లు తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సన్న చిన్న కారు రైతులకు 90 శాతం, ఎస్సీ ఎస్టీ రైతులకు వంద శాతం, ఐదు ఎకరాల పైబడిన పెద్ద రైతులకు 80 శాతం సబ్సిడీ ఇచ్చి పంట సాగు చేసేలా ప్రభుత్వం ప్రోత్సహకాలిస్తుందని పేర్కొన్నారు. పంట నిర్వాహణకు రూ.2100, అంతర పంటలకు రూ.2100, ఎకరానికి ఒక సంవత్సరంలో ప్రభుత్వం ద్వారా రూ 4200 అందించనున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ డెవలప్మెంట్ వికారాబాద్ జిల్లాలో 31,000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుకు అ ువుగా ఉన్నదని గుర్తించి నట్టు జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి.చక్రపాణి వెల్లడించారు. ఆసక్తి గల రైతులు మండల స్థాయిలో ఉన్న ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు.

## ప్రజలను ఉత్సాహపరిచేందుకు యువ పోరాట యాత్ర

**-కాంగ్రెస్ పార్టి పరిగి నియోజకవర్గ సోషల్‌మీడియా ఇంచార్జి పడిగెల్ల భాస్కర్**

**కుల్కచర్ల జులై18,ప్రభాతవార :**
ప్రజలను ఉత్సాహపరుస్తూ కార్యకర్తలకు భరోసా నింపడానికి యువ పోరాట యాత్ర చేపట్టబోతునట్లు పరిగి సోషల్ మీడియా ఇంచార్జి పడిగెల్ల భాస్కర్ తెలిపారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 19వ తేదీన మద్యాహ్నం 3గంటలకు పరిగి నియోజకవర్గ కేంద్రంలోని కోడంగల్ చౌరస్తాకు చేరుకుంటారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు టి.రామ్‌మోహన్ రెడ్డి హజరవుతారని కార్యకర్తలు నాయకులు సకాలంలో విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ ప్రభుత్వం యువకులకు ఉద్యోగాలు కల్పించకుండా మోసం చేసిందని, నిరుద్యోగ బృతి అడిగినందుకు దాడులు చేశారని వీటిని ప్రశ్నించే గొంతుకగా కాంగ్రెస్ నిలొచిందని నిరుద్యోగ యువకులకు ఎక్కువ ఉద్యోగాలు కల్పించింది కేవలం కాంగ్రెస్ పార్టి అని అన్నారు.ఈ యాత్ర చేపట్టేందుకు ముఖ్య ఉద్దేశం నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తుందని రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టి విజయం సాదిస్తే తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగం రూపుమాపేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని ఆయన తెలిపారు.పరిగి నియోజకవర్గంలోని అన్ని మండలాల నిరుద్యోగులు అభిమానులు కార్యకర్తలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

**ఘట్‌కేసర్, జూలై 18, ప్రభాతవార్త:**
గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కార్మిక జేఏసీ నాయకులు, కార్మికులు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంగళవారం జిల్లాలోని పలు మండల కార్యాలయం ముందు గత 13 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులు బోయిన్‌పల్లిలోని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి క్యాంపు కార్యాలయానికి వెళ్లి మంత్రికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలలో దాదాపు 50 వేలకు పైగా కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె నిర్వహిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు మంత్రిని తెలియజేశారు. గ్రామపంచాయతీల్లో 20 నుంచి 30 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న పారిశుద్య కార్మికులు, స్వీపర్లు, ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్‌కలెక్టర్ల సమస్యలు తీర్చడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని కార్మికులు కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, పండుగ, జాతీయ ఆర్జిత సెలవులు లాంటి హక్కులు లేకుండా విధులు నిర్వహిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోలేకపోతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మం త్రిని కలిసిన వారిలో ఎఐటీయూసీ నాయకులు జయచంద్ర, సీఐటీయూ నాయకులు శ్రీనివాస్, ఐఎఫ్‌టియు నాయకులు శివబాబుతో పాటు మండలాల జేఏసీ నాయకులు, కార్మికులు ఉన్నారు.



రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్మికుల జేఏసీ నాయకులు

## గుండ్లపోచంపల్లిలో ఎల్లమ్మ బోనాలు



గుండ్లపోచంపల్లిలో నిర్వహించిన ఎల్లమ్మ బోనాలు

**మేడ్చల్, జులై 18, ప్రభాతవార్త :**
గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని 13వ వార్డులో గల ఎల్లమ్మ దేవాలయ బోనాల పండుగను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి వార్డు కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించాడు. ప్రజలు, నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం మహిళలు బోనాలు నిర్వహించి అమ్మవారినికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాములు, కౌన్సిలర్లు బాల్‌రాజ్, హేమంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సురేందర్ గౌడ్, సంజీవగౌడ్, నాగరాజ్, సాయి, అశోక్, జగన్, నరేందర్, కృష్ణారెడ్డి, శ్రీహరి, కృష్ణ, రాము యాదవ్, నర్సింగ్ యాదవ్, డప్పు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల వారు గుడిలోకి రావొద్దని అడ్డుకున్న అగ్రకులాల వారు

**-ఇరు వర్గాల మధ్య వాగ్వాదం**

**మేడ్చల్, జులై 18, ప్రభాతవార్త :**
బోనాల విషయంలో ఇరువర్గాల మధ్య గొడువ జరిగింది. మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో బోనాలు జరిగాయి. ఈ క్రమంలో అగ్ర కులాలకు చెందిన కొందరు షెడ్యూల్ కులాలకు చెందిన వారిని అడ్డుకుని ఆలయంలోకి రావద్దని నివారించారు. దీంతో ఆగ్రహం చెందిన వారు తమను కులం పేరుతో దూషిస్తున్నారని ఆరోపిస్తూ గొడవకు దిగడంతో ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం చెలరేగింది. గత సంవత్సరం కూడ తమను గుడిలోకి రాకుండ అడ్డుకున్నారని పెద్ద మనుషుల పంచాయతీతో తాము వెనుకకు తగ్గామని కానీ ప్రతి ఏటా తక్కువ కులం పేరుతో ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడటం సరికాదని పలువురు ఆరోపించారు. ఈ విషయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామానికి చేరుకుని తమ వర్గంపై కుల దూషన చేస్తే ఊరుకునేది లేదని క్షమాపణ చెప్పకపోతే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్,జూలై 18ప్రభాతవార్త**
కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ కమిటీ హాల్ నుంచి శరవేగంగా కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పరిశీలించారు.మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్‌తో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సీసీ రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని,పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు.పనుల్లో వేగం పెంచుతు త్వరిగతిన పూర్తి చేయాలని సంభందిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.ఈ సందర్భంగా టీఆర్ఎస్ యూత్ ప్రసిడెంట్ నరేష్, యు.రమేష్‌బాబు,పి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురువులకు పూర్వ విద్యార్థుల సన్మానం

**కొడంగల్,జూలై 18ప్రభాతవార్త**
కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గతంలో ఎంతోమందిని ఉన్నత స్దానాలకు చేర్చిన ప్రాచ్య కళాశాల గరువులకు ఈనెల 27న శనివారం పూర్వ విద్యార్థుల సన్మానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రాచ్య కళాశాల(ఓరియంటల్) పూర్వ విద్యార్థి బృంధం సభ్యులు విశ్రాంత ప్రధానోపాద్యాయులు శ్రీలాదేవి, కే.వామన్‌కుమార్,ఎం.అంజయ్య,హన్మయ్య,టీ.మల్లారెడ్డిలు తెలిపారు.మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతు 1965 ప్రాంతంలో భాషాభిమానులు, కవులు, ఉపాధ్యాయులు సాయం కళాశాలను స్దాపించి ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను అందించడంతో అనేక మంది ఉన్నత పదవులు పొందడం జరగిందన్నారు.స్దానిక నాయకులు శ్రద్ధ చిరవ లేకపోవడంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారులు ఈ కళాశాలను మూసివేయడం జరిగిందన్నారు.ఈ పరిస్దితుల్లో పూర్వ విద్యార్థులు అందరు తమ జ్ఞాపకాలను నెవమరువేసుకొని ప్రభుత్వాలు తెలుగు భాషకు ఇస్తున్న ప్రాధాన్యత గూరించి చర్చించుకొని నాడు విద్యను అందించిన గురువులందరిని సన్మానించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు.అందులో భాగంగా ఈనెల 27న శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కళ్యాణ మండపంలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇందుకుగాను కళాశాల ప్రారంభం నుంచి కళాశాల చివరి వరకు చదివిన నాటి విద్యార్థులంతా హాజరు కావాలని కోరారు.

## భరోసా సెంటర్‌లో కాంట్రాక్టు పద్ధతిపై రెండు ఖాళీలు

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
జిల్లా పోలీస్ కార్యాలయంలోని భరోసా సెంటర్‌లో కాంట్రాక్టు పద్ధతిపై పని చేయుటకు 2 ఖాళీలు ఉన్నాయి.అందుకు అర్హత గల ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు బయో డేటా,ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్,అనుభవం సర్టిఫికెట్స్,అడిగిన పత్రాలు జిల్లా పోలీస్ కార్యాలయం నందు 25వ తేది సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు.అందుకు సంబంధించిన వివరాలు.. 1.సెంటర్ కో ఆర్డినేటర్ 2. లిగల్ అడ్వైసర్ ఈ ఉద్యోగ నియామకాలు ఒక సంవత్సరం కాలవ్యవధి కొరకు మాత్రమే..అదే కాలవ్యవధిలో ఆవశ్యకత బడ్జెట్ ప్రకారం ప్రతి సంవత్స రం పొడిగించబడుతుంది.నియామకం మొత్తం డి బిజినెస్ సోలుషన్స్ ఏజెన్సీ నుంచి జరుగుతాయని ఎస్పీ తెలిపారు.

## దొరా...రైతు రుణమాఫీ ఏమైంది


**-డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడి**



రైతువేదిక వద్ద నిరసన తెలువుతున్న కాంగ్రెస్ పార్టి నాయకులు

**కుల్కచర్ల జులై18,ప్రభాతవార్త :**
ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామి ఏమైందని డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి,మండల అద్యక్షుడు బిఎస్ ఆంజనేయులు అన్నారు.మంగళవారం డిసిసి అద్యక్షుడు టి.రామ్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతు వేదిక ముందు బైటాయించి నిరసన తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతుకు రుణమాఫీ, 24గంటల ఉచిత విద్యుత్ పేరుతో రైతులను మోసపూరితంగా ఓట్లు వేయించుకుని గద్దెనెక్కాక వారి సంరక్షణను విస్మరించిందని ఆరోపించారు.ఉచిత విద్యుత్, ఉచిత ఎరువులు కాగితాలకే పరిమితం చేసిందని రైతులకు నిరంతరంగా 24 గంటల విద్యుత్ అందించింది కాంగ్రెస్ పార్టి అని వారు గుర్తు చేశారు.ఎద్దేడిసిన యవసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడినట్లు చరిత్రలో లేదని రాబోవు ఎన్నికల్లో కేసిఆర్ ప్రభుత్వాన్ని పడగొట్టడం ఖాయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి ఆంజనేయులు,స్థానిక ఎంపిటిసి ఆనందం,జనరల్ సెక్రటరి గోపాల్ నాయక్,బిసి సెల్ అద్యక్షుడు మహేష్,ఎస్‌టి అద్యక్షుడు చందర్‌నాయక్,యూత్ విభాగం అద్యక్షుడు జంగయ్య,కాంగ్రెస్ పార్టి కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటిక పనులకు శంకుస్థాపన



స్మశాన వాటిక పనులకు శంకుస్దాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,జులై18,ప్రభాతవార్త:**
మున్సినాలిటీలోని స్మశాన వాటిక పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో నిధులు కేటాయిస్తుందని నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు భరత్‌నగర్ కాలనీలో మున్సిపల్ నిధులు 11 లక్షలు,11వ వార్డు మధురనగర్ కాలనీలో 10 లక్షలతో స్మశాన వాటికల పనులకు శంకుస్దాపన చేశారు.ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆద్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్,కౌన్సిలర్లు ర్యాల ప్రియాంక, తిరువెంగళ లక్ష్మి,నాగేష్,కో ఆప్షన్ సభ్యులు షఫీ,అశోక్‌గౌడ్,జలీల్‌పాషా,మైనార్టీ అధ్యక్షులు ఖాజా,ముస్లిం నాయకులు ఫెరోజ్,జలీల్,జాంగిర్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా నూతన అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రతిమ సింగ్‌కు మొక్కను అందజేసి స్వాగతం పలుకుతున్న ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిచందు